మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

కాంగ్రెస్ 'వార్'రూమ్‌లో
హుస్నాబాద్ సీటు కామ్రేడ్లకు గ్రీన్‌సిగ్నల్ ?

హుస్నాబాద్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాన్ని పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐకి కేటాయించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నట్లు వామపక్షాల పార్టీల ద్వార అందిన సమాచారం మేరకు తెలుస్తోంది. వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దేశరాజధాని ఢిల్లీలోని వార్‌రూమ్‌లో మంతనాలు సాగిస్తున్న దశలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పంచాయితీ మూలంగా పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చేనన్న చందంగా సిపిఐకి సీటును కేటాయించినట్లు సమాచారం. ఈ విషయంపై కమ్యూనిష్టు పార్టీ వద్ద ప్రస్తావించగా నేరుగా కాకుండా పరోక్షంగా అవునని సమాధానమిచ్చారు. ఇటీవల హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆశావహ అభ్యర్థులైన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మధ్య ఆరు గ్యారంటీ స్కీం ప్రచారంలో సిడబ్ల్యుసి ఇంచార్జి మోహన్ ప్రకాష్ సమక్షంలోనే ఘర్షణ పడడంతో డామిట్ కథ అడ్డం తిరగింది అనేలా కాంగ్రెస్ అధిష్టానం ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

భూ తగాదాలతో దాడి-ఒకరి పరిస్థితి విషమం

పాపన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: భూముల ధరలు పెరగడంతో బంధుత్వాలు బంధాలను మరిచిపోతూ మానవత్వాలు మంటగలుస్తున్నాయి. కాసుల కోసం తన మన అనేది లెక్క చేయకుండా భూతగాదాలతో ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. ఇందుకు సంబంధించి పూర్తివివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని కొడపాక గ్రామానికి చెందిన కట్ట సంగయ్య, కట్ట బాగయ్యలు అన్నదమ్ములు. గ్రామ శివారులో రెండు ఎకరాల భూమి ఇరువురికి కలదు. గత కొన్ని సంవత్సరాల క్రితం సంగయ్య మృతి చెందడంతో సంగయ్య కుమారుడు మాణయ్య, బాగయ్య కుమారుడి మధ్య భూమి విషయంలో తగాదా కొనసాగుతోంది. గ్రామస్థుల ఇరు కుటుంబాల మధ్య రాజీ కుదిర్చినా ప్రయోజనం లేకుండా పోయింది. శనివారం రమేష్, మాణయ్యల మద్ద మాటా మాట పెరిగి కట్టెలతో దాడులు చేసుకున్నారు. దాడిలో రమేష్ తలకు బలమైన గాయాలు కావడంతో మాణయ్యకు సైతం గాయాలు అయినాయి. ఇరువురు దాడులు చేసుకుంటున్న విషయాన్ని గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రమేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

టిఎస్‌పిసి బోర్డు చైర్మన్,సభ్యులు రాజీనామా చేయాలి
-మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: టిఎస్‌పిసి పరీక్షలను రద్దు చేయడంతో నిరుద్యోగులకు ఇబ్బందులకు గురవుతున్నారని, తరచూ పరీక్షలు రద్దు చేస్తున్నందున బాధ్యత వహించి బోర్డు చైర్మన్, సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం శశిధర్‌రెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నిరుద్యోగులతో చెలగాటం ఆడటం తగదని హెచ్చరించారు. గారడీఆటలు, ఉద్యోగ ప్రకటనలతో ప్రజలను, నిరుద్యోగులను బురడి కొట్టించాలని చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పడం తథ్యమన్నారు. పరీక్షలు రాసిన అభ్యర్థులకు ప్రభుత్వం 1 లక్ష రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పరీక్షల రద్దుకు బాధ్యత వహిస్తూ కమిటీ చైర్మన్, సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన జహంగీర్ హుస్సేన్

రేవంత్‌రెడ్డితో జహంగీర్ హుస్సేన్

శివ్వంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, అధికారంలోకి రావడం ఖాయమని అఖిలభారత ఓబీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన శివ్వంపేటకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి తప్పకుండా వస్తుందని ఆయన అన్నారు. నేను అను సయ్యద్ జహంగీర్ హుస్సేన్ చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నానని, గతంలో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్య అనుచరుడిగా ఉన్నానని ఆయన గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు అందరు అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయని, అభ్యర్థుల విజయం కోసం తాను శాయశక్తులా కృషిచేస్తానని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఏ అభ్యర్థికి బీఫారం ఇచ్చినా తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానన్నారు. తాను కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడనని జహంగీర్ హుస్సేన్ తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

మంత్రి హరీష్‌రావుని కలిసిన జడ్‌పిటిసి మహేష్‌గుప్త

మంత్రి హరీష్‌రావును కలిసి జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త

శివ్వంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: ప్రతినిత్యం ప్రజల్లో కలిసి ఉంటూ ప్రభుత్వ పథకాల అమలును తెలియజేయడమే కాకుండా కష్టార్జితంతో సంపాదించిన ఆస్తిలో భాగంగా పేదలకు ఆర్థికంగా ఆదుకుంటున్న జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త మంత్రి హరీష్‌రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌గుప్త మంత్రి హరీష్‌రావుతో కాసేపు ముచ్చటించారు. శివ్వంపేట మండలం మరింత అభివృద్ధి కోసం సహకరించాలని మహేష్‌గుప్త మంత్రి హరీష్‌రావుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ త్వరలో శివ్వంపేటకు వస్తానని, తనవంతు పూర్తి సహకారం అందిస్తానని మహేష్‌గుప్తకు హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాలకు బీసీ బంధు, మైనార్టీలకు మైనార్టీ బంధు మండలంలోని అన్ని గ్రామాలకు ఈ పథకాలు అమలు చేయాలని మంత్రి హరీష్‌రావుకు మహేష్‌గుప్త విజ్ఞప్తి చేశారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట

నిరవధిక సమ్మెలో కూర్చున్న అంగన్‌వాడి ఉద్యోగులు

అంగన్‌వాడి ఉద్యోగులు పధ్నాలుగు రోజులుగా నిరవధిక సమ్మెకు సంఘీభావంగా తొగుట మండలంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయస్ యూనియన్ తెలుపుతూ ఈరోజు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వారికి పనికి తగ్గ వేతనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేస్తూ వారికి 26 వేల రూపాయల వేతనాన్ని ప్రకటిస్తూ ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.వీరి న్యాయమైన సమస్యకు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.అంగన్‌వాడి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని హితవుపలికారు. నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు భూపతిరాజు, నాయకులు శ్రీనివాస్, సారయ్య, రాజు, బాబు, పాషా, శ్రీకాంత్, సాగర్, మహేష్, మల్లేష్, అంగన్‌వాడీ ఉద్యోగులు అనిత, మాధవి, సమంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడమటి నిఖిల్‌రెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :

తనపై నమ్మకంతో మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌బాల్మూర్‌కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన నిఖిల్‌రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, కెసిఆర్ పాలనలో ప్రజలు విసుగు చెందారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొంగ హామిలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలలో చైతన్యం వచ్చిందని తెరాసకి బుద్ధి చేపడనికి ప్రజలు ఓటు హక్కుతో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బాల్మూర్ నాయకత్వంలో రాష్ట్రంలో అలాగే సంగారెడ్డి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్

గజ్వేల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):

నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బిజెవైఎం ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవుల పల్లి మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి బాధ్యతారాహిత్యం, ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరివల్ల సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం అప్పులుచేసి కష్టపడి చదువుతున్న నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ కేవలం పరీక్ష రాస్తున్న అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోవడానికి ఖర్చులు సాకుగా చూపడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి ఏమాత్రం సిగ్గుఉన్నా వెంటనే విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పి పూర్తిస్థాయిలో టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్థన్‌రెడ్డిని తొలగించాలని, ఉద్యోగ నోటిఫికేషన్ బాధితులకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. లీకేజీ విషయంలో కెటిఆర్ పాత్రపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్, బిజెవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, బిజెవైఎం గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు

ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధంచేస్తున్న బిజెవైఎం నేతలు

ఆర్‌కె.యాదవ్, మర్కుక్ మండల అధ్యక్షుడు పత్తి మహేష్, ములుగు మండల ఉపాధ్యక్షుడు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమాలోచన సదస్సు మాట్లాడుతున్న నాయకుల దృశ్యం

ఐక్య ఉద్యమాలతోనే అధికారం సాధ్యం
-బిసి కుల సంఘాల ఐక్యవేదిక,రిజర్వేషన్‌ల సాధన సమితి కోఆర్డినేటర్ శ్రీహరి
సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ఐక్యఉద్యమాల ద్వారానే అధికారాన్ని సాధించుకోవచ్చని బిసి కుల సంఘాల ఐక్య వేదిక,ఓబిసి రిజర్వేషన్ల సాధన సమితి కోఆర్డినేటర్ పోచబోయిన శ్రీహరి అన్నారు.ఆదివారం రోజున సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన బిసి సంఘాల సమాలోచన సదస్సులో బిసి ఉప సంఘాలు చేతి వృత్తులు, శ్రామిక కులాలుగా,ఉత్పత్తి,సేవా కులాలుగా వివిధిడిగా ఉంటే ఏమి సాధించలేమని రాజ్యాధికారం సాధించుకోవడం ద్వారానే తమ సమస్యలు పరిష్కారమవ్వడంతో పాటు హక్కులను సాధించుకోగలుగుతామన్నారు.ఈ కార్యక్రమం ప్రభాకర్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో ఐలయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, శ్రీహరి, శ్రీనివాస్, మల్లయ్య, శంకర్, మల్లేశం, వెంకటయ్య, నరేందర్, ప్రశాంత్, రాములుతో పాటు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి, ఈజిఎస్ కౌన్సిల్ మెంబర్ సద్గుణ, మిరుదొడ్డి మాజీ ఎంపిపి కవిత, పూర్ణిమ, ఎల్లం, భాగ్యశ్రీనివాస్, లీలాదేవి వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
-అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ

ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలె పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ అన్నారు.ఆదివారం రోజున ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిస్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మే నేటికి 14 రోజులు అవుతున్న సందర్భంగా బిజెఆర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి గోపాల్‌స్వామి,సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్‌తో పాటు అంగన్‌వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలబ్రహ్మంకు ఘన సన్మానం

కొండపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బూర్గోజు బాలబ్రహ్మం వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో ఐరావతం జాతీయ పురస్కారం 2023, జ్యోతిర్వాస్తు విద్వాన్ బిరుదును తెలంగాణ అందుకొవడం జరిగింది, ఈ సందర్భంగా అదివారం తిమ్మారెడ్డిపల్లికి చెందిన యువమిత్ర యూత్ అసోసియెషన్ సభ్యులు బాలబ్రహ్మంను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐరావతం పురస్కారం అందుకున్న బాలబ్రహ్మంను సన్మానిస్తున్న దృశ్యం

జోరసంచులతో గణపతిని తయారుచేసిన కళాకారునికి సన్మానం

దయాకర్‌ను సన్మానిస్తున్న రామకోటి రామరాజు

వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఆధ్యాత్మిక కళతో జోరసంచులు (గన్నిబ్యాగ్స్)ను ఉపయోగించి భారీ వినాయకున్ని తయారుచేసిన వర్గల్ గ్రామానికి చెందిన బిఫార్మసీ విద్యార్థి దయాకర్‌ను గజ్వేల్‌కు చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు ఆదివారం సీతారాముల చిత్రపటం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న తనంలోనే మంచి కళను ఉపయోగించి జోరసంచులతో భారీ గణపతి విగ్రహాన్ని తయారుచేయడం దయాకర్ భక్తికి నిదర్శనం అన్నారు. కళ అనేది అందరికి రాదని, అలాంటి కళను సొంతం చేసుకున్న దయాకర్ ధన్యుడన్నారు. ఈ కార్యక్రమంలో శివ, మహేందర్, కృష్ణ, వెంకట్, రాజు, భాస్కర్, సామాజిక కార్యకర్త సాధిక్‌పాషా పాల్గొన్నారు.

ఉత్తమ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ బాస్కర్
ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట

ఉత్తమ అవార్డుగ్రహీత డాక్టర్ భాస్కర్‌ను సన్మానిస్తున్న సుమన్ తదితరులు

సిద్దిపేట పట్టణంలోని లోహిత్‌సాయి ఆసుపత్రిలో ఉత్తమ శస్త్రచికిత్స నిపుణులుగా డాక్టర్ ఏ బాస్కర్ తన బాధ్యతలను నిర్వహిస్తున్నారని ఇండియన్‌మెడికల్ అసోసియేషన్ గుర్తించి డాక్టర్ ఏ భాస్కర్‌ను ఉత్తమ శస్త్రచికిత్స నిపుణులుగా అవార్డును సినీహీరో సుమన్, ఇండియన్‌మెడిఇకల్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్‌బాహుకరించారు. కార్యక్రమంలో డాక్టర్ మధుశేఖర్ యండి, సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ జయంతి, డాక్టర్ మంజుల అనగాని,సీనియర్ గైనకాలజిస్టు నాగే ందర్,ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యులు గెలాక్సీ,ఐఎంఏ బంజారాహిల్స్ అధ్యక్షులు డాక్టర్ వెంకట్,డిఎంహెచ్‌వో సికింద్రాబాద్ డాక్టర్ ప్రభు ఇతర ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

ఆశయాల సాధనకు కష్టపడాలి-డాక్టర్ సిద్దోజి

సంగారెడ్డి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని జెఎన్‌యు డాక్టర్ సిద్దోజి అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో సమతా సైనిక్‌దళ్ జహీరాబాద్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజి యూనివర్సిటీ మాజీ విద్యార్థి అమెరికా ఆల్బామ్‌ఏర్ట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సిద్దోజి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రముఖ కవి, గాయకులు రేంజర్ల రాజేష్, సమతా సైనిక్ దళ్ జాతీయ నాయకులు దిగంబరామ్మే తదితరులు హాజరైన సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ సిద్దోజి మాట్లాడుతూ నాడు దేశంలోని అసమానతలను రూపుమాపేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్1924లో సమతా సైనిక్ దళ్‌ను స్థాపించారని గుర్తు చేశారు. చదువుతోనే అన్ని సాధించగలమన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ బాధ్యులు శ్యామ్, మనోహర్, బాల్‌రాజ్, రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సిద్దోజి

పోలీసు ఠాణా ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సిసిఎం నాయకులు

కబ్జా భూములను పేదలకు పంచాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్

సంగారెడ్డి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలో ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న వాటిని కూల్చేసి సీపిఎం జిల్లా కమిటి సభ్యులు కామ్రెడ్ నర్సింహులును అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం పార్టీ నాయకులు పోలీసు ఠాణా ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింలు మాట్లాడుతూ కందిలోగల 615 సర్వే నంబర్‌ల అనేకులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్నారని, కబ్జా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు భూ పోరాటం నిర్వహిస్తూ ఉంటే రెవిన్యూ అధికారులు అక్రమ అరెస్టులు చేయడం తగదని హెచ్చరించారు. ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణానికి 75 జగాలు ఇస్తామని ప్రకటించినా అధికారులు పేదలను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిహెచ్ నరసింహులు, ఆనంద్, సువర్ణ, సుజాత, నసీమా, శివాజీ నాయక్, సాబీర్, పాషా, విక్రం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి
-ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాల దృశ్యం

హుస్నాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : పట్టణంలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ కన్వినర్,బిసి సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి హన్మకొండ ప్రధాన రహదారికి వెళ్లే దారి పక్కనే పంది సంపత్ అనే ప్రభుత్వ ఉద్యోగి మున్సిపల్ నిబందనలకు విరుద్ధంగా మూడంతస్తుల భవనాన్ని సెట్ బ్యాక్ లేకుండా రోడ్డును ఆక్రమించుకుని కడుతున్నారని ఈ నిర్మాణాన్ని చూసి వెనకాల ఇండ్లు నిర్మించుకునే వారు నిబందనల ప్రకారం 30 ఫీట్ల రోడ్డు వొదలాల్సి ఉండగా వారు సైతం రోడ్డుకు 18నుండి 20 ఫీట్ల వరకె వొదిలి నిర్మాణాలు జరుపుతున్నారన్నారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి మున్సిపల్ నిబందనల ప్రకారం లేని అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని లేని పక్షంలో ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ నిర్మాణాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఆ వార్డులో ప్రమాదాలు వాటిల్లినప్పుడు అంబులెన్స్,ఫైర్ ఇంజన్ లాంటి వాహనాలు లోపలికి వెల్లడానికి వీలు ఉండదని తద్వార ప్రాణ,ఆస్తి నష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలం మూసాపేట గ్రామంలో జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... మూసాపేటకు చెందిన దేవులపల్లి మల్లేషంకు ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ మేరకు ఆయన చిన్న కొడుకు దేవులపల్లి లోకేశ్(21) నర్సాపూర్‌లోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. లోకేశ్ తండ్రికి తెలియకుండా ఆయన అకౌంట్ లో నుండి 15 వేల రూపాయిలు వాడుకున్నాడని తెలిపారు. దీంతో తండ్రి డబ్బులు ఎందుకు తీసుకున్నావని మందలించాడని తెలిపారు. తండ్రి మందలించాడని మనస్తాపంచెందిన లోకేశ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చూసి వెంటనే అతడిని 108 అంబులెన్స్‌లో నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా డాక్టర్లు పరీక్షించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 23న మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

ప్రమాదవశాత్తున బావిలో పడి వ్యక్తి మృతి

నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం.. నారాయణపూర్ గ్రామానికి చెందిన కిష్టని సంజీవ (48) ఆదివారం గ్రామ సమీపంలోని వెల్థూర్తి ఆంజనేయులు వ్యవసాయ బావి వద్దకు స్నానం చేయడానికి వెళ్ళినట్లు తెలిపారు. ఈ బావిలో బట్టలు ఉతికే క్రమంలో కాలు జారి బావిలోకి పడిపోయినట్లు తెలిపారు. కాగా సంజీవకు ఈత రాకపోవడం వల్ల బావిలో మునిగి పోయాడని తెలిపారు. అయితే సమీపంలో ఉన్న కొందరు వ్యక్తులు బావిలో దిగి చూసి సంజీవ ను బయటకు తీశారని తెలిపారు.బయటకు తీసి ఒడ్డు పై పడుకొబెట్టి చూడగానే అప్పటికే కిష్టని సంజీవ మృతి చెందాడని తెలిపారు. మృతుడి కొడుకు ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్ మృతి

**వర్గల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార

గణపతిబప్ప మోరియా.. ఆద లడ్డు కాలియా

గణనాధుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, విజయ్ లాక్షల్,
5వ వార్డు కాకగూడ గణేష్ మండపంలో పూజలు చేస్తున్న శ్రీగణేష్, తేలుకుంట సతీష్‌గుప్త తదితరులు, బోయిన్‌పల్లి గణేష్ మండపంలో పూజలు చేస్తున్న లాస్య, జెఎంఆర్.నివేదిత తదితరులు

పూజలు చేసిన జి.జి.వై.ఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, కోలిలో ఏర్పాటు చేసిన మండంపలో పూజలు చేసిన ఉద్యమనేత ఆర్వీ మహేందర్ కుమార్‌ను సన్మానం, వెస్ట్ వెంకటాపురంలోని గణనాధుడి సన్నిధిలో ఎమ్మెల్యే

ఒల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ శివం ఎన్ క్లేవ్ లో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న మేయర్ గద్వాల,కార్పోరేటర్ ముద్దం, గణనాదుడిని దర్శించుకుంటున్న చేవూరి ఉషశ్రీ,
చేవూరి అరుణ, సికింద్రాబాద్ లాలపేట్ జనప్రియ అపార్టుమెంటు సిరిపురి కాలనీలో గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ బండా కార్తీకారెడ్డి

విఘ్నేశ్వరుడిని తలుచుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : శ్రీగణేష్,తేలుకుంట

కంటోన్మెంట్.. **విఘ్నేశ్వరుడిని** దయ అందరిపై ఉండాలని, ప్రజలందరికి మంచి జరుగాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఎస్.జి.ఎఫ్.అధినేత శ్రీగణేష్, సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త తెలిపారు. గణేష్ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డు కాకగూడలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, లక్ష్మణ్, లిఖేశ్, శరత్, విష్ణు, సంతోష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ పూజల్లో పాల్గొన్న లాస్య

గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో పర్యటించిన గణేష్ మండపాల్లో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు నివేదితలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

అల్వాల్.. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం పలు గణనాధులు దర్శించుకున్నారు. వెస్ట్ వెంకటాపురం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఈ సందర్భంగా మైనంపల్లిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్, మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ అసోసియేషన్ ప్రతినిధులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బేగంబజార్.. ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో వినాయక వినాయ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ కోరారు.నియోజక వర్గం పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల్లో ఆయన పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకు న్నప్పుడే వాటి గౌరవం, ఔనత్యాన్ని పెంపొందించేందుకుగాను ఆస్కారం ఏర్పడుతుందన్నారు. నగరంలో వినాయక ఉత్సవాలకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్.. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కోఠిలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయక ప్రతిమకు ఉద్యమ నేత,బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ఆర్వీమహేందర్‌కుమార్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు జి.యాదగిరి, ఎ.ఆర్.వినోద్‌కుమార్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని చల్లని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి: మేయర్ గద్వాల

బేగంపేట.. గణనాధుని చల్లని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు.ఆదివారం ఒల్డ్‌బోయిన్ పల్లి(119)డివిజన్‌లోని శివం ఎన్ క్లేవ్ లో వినాయక మండపంలో నిర్వహించిన పూజలలో మేయర్ గద్వాల స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్,చందుయాదవ్,బుర్రి యాదగిరి,కార్తీక్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

తార్నాక లాష్యల్ గణనాధుడిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

తార్నాక.. తార్నాకలోని లాష్యల్ గణేష్ ఉత్సవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ దర్శించుకున్నారు. గణనానాడుని దర్శించుకుంటే అంతాశుభం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు విజయ్‌లాష్యల్, మే వయోలెట్ లాష్యల్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా 9 రోజుల పాట వందలాది భక్తులకు అన్నదానం, సాయంత్రం ప్రసాదం వడ్డిస్తారు. నిత్యం సుమారు 3000వేల నుంచి 4వేల మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నాయకులు సుబ్బారావు, లాష్యల్ కుటుంబ సభ్యులు లేజల్, బినా లాస్యల్, అన్స్ లాస్యల్, భవన్ దత్, మంతాల్ లాస్యల్, సియా లాస్యల్, బాబితో పాటు స్థానికులు రవి, అంబాల శ్యామల, రంజిత జాన్, సుదర్శన్, నవజ్యోతి, శృతి, మనోహర్ తధితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు ఐదు ప్రాంతాల్లో గణనాదుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన చేవూరి ఉషశ్రీ

నాచారం.. ఒల్డ్ మల్లాపూర్‌లోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవూరి ఉషశ్రీ, ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు చేవూరి అరుణ, సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఒకే రోజు 5చోట్ల అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 4వేల మంది అన్నదానం చేయించారు. ఈ అన్నప్రసాద వితరణ గత 15 సంవత్సరాలుగా కొనసాగుతుందని చేవూరి ఉషశ్రీ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఒల్డ్ మల్లాపూర్‌లోని యువశక్తి యూత్ అసోసియేషన్ గణనాదుడి వద్ద అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో చేవూరి బంగారాజు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ.. పండుగ పర్వదినాలను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని నియోజక వర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్ అన్నారు. ఆదివారం వివేకానందనగర్ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్ పాల్గొని అన్నదానం చేశారు. డివిజన్ యువజన విభాగం బిఆర్ఎస్ అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, నాగుల సత్యం, జూహేద్ షరీఫ్, జ్ఞానేశ్వర్, రోనంకి జగన్నాధం, ఆదినారాయణ, సి.బ్రహ్మా, రవిందర్ ముదిరాజ్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటసాయి, అశోక్, మధుసూధన్‌రావు, సురేష్, చెల్లయ్య, పొల్లు శ్రీనువాస్ రావు, ఆవుల ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటి.. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యూసుఫ్‌గూడ వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటి ఏర్పాటు చేసిన మండపంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వెస్ట్ జోన్ ఐపియస్ ఆఫీసర్ జోయల్ డెవిస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటి అధ్యక్షులు పులిరామ్, ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్, లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శి బడుగు సతీష్, కమిటి సభ్యులు నాగార్జున, రవికుమార్, శ్రీనువాస్, సందీప్, సర్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడు ప్రజలందరినీ విఘ్నాలు కల్గించకుండా కాపాడాలి

బేగంపేట.. వినాయకుడు ప్రజలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా కాపాడాలని మాజీ ఎన్‌డిఎమ్‌ఏ వైస్ ఛైర్మన్,బీజేపీ నాయకులు మర్రి శశిధరరెడ్డి అన్నారు.ఆదివారం పీజీ రోడ్డు సింధు భవన్ లో నిర్వహకుల ఆహ్వానం మేరకు వెళ్లి వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ వినాయక చవితి వచ్చిందంటే చాలు ప్రతి గల్లీలో మండపాలను ఏర్పాటు చేసి అందరూ కల్సి వినాయకునికి పూజలు నిర్వహిస్తారని,ఇది ఎంతో మంచి సంప్రదాయమన్నారు.అందరూ కల్సిమెల్సి ఇలా ఒకే చోట పూజలు నిర్వహించుకోవడం.అన్నదానాలు నిర్వహించడం సంతోషమన్నారు.ఈ సందర్భంగా నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మర్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహకులు మర్రిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు షేక్ గౌస్,మిధున్ జైన్, వజనాల దయానందరావు,వినయ్‌శంకర్ పాల్గొన్నారు.

నాచారం.. మల్లాపూర్‌లోని తిరుమల మిల్లినీయం గృహసముదాయంలో ఘనంగా నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంటపారాధన, పుణ్యాహవచనంతో పాటు పలు ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీకరం జ్యోతిష్య వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ నరేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బ్లాక్ సీ అధ్యక్షులు సంతోష్ శ్రీవత్సవ,బ్లాక్‌ఏ అధ్యక్షులు శ్రీనివాస్ గోట్ల పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా జరుపుతున్నారు.

వివేకానంద నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక సేవాసమితి గణేష్ మండపం వద్ద పాల్గొన్న నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్

వెంకటగిరి యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గనేష్ మండపంలో పూజల్లో పాల్గొన్న నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి

సింధు భవన్ లో గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు మర్రి శశిధరరెడ్డి



తిరుమల మల్లినియంలో గణనాదుడికి పూజలు చేస్తున్న భక్తులు

వచ్చే గణపతి నవరాత్రులు బిజెపి ప్రభుత్వ హయాంలోనే జరగడం ఖాయం

చిక్కడపల్లి.. రాబోయే గణపతి నవరాత్రోత్సవాలు బిజెపి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జరుపుకోవడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎస్ఎస్‌వి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిజెపిఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కిరణ్, రఘువీర్, బాలు, సాయి, రాకేశ్, చేతన్, సాయి, స్థానిక, యువకులు, నాయకులు పాల్గొన్నారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

గాంధీనగర్‌లో అన్నదానం

చిక్కడపల్లి.. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లో మహాత్మయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎంఎన్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, న్యాయవాది భరత్ పాల్గొన్నారు. గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంఎన్.శ్రీనివాసరావు ఆకాంక్షను వ్యక్తంచేశారు.

33శాతం రిజర్వేషన్‌తో మహిళలకు సాధికారత

ఎమ్మెల్సీ కె.కవితను
కలిసిన మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్

గన్‌ఫౌండ్రి,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: పార్లమెంట్ సమావేశాలల్లో మహిళా బిల్లుకు చట్ట బద్దత కల్పించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్,మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.చట్టసభలో మహిళాలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళా సాధికారత కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రియాగుప్త, సుదర్శన్‌సింగ్ రాథోడ్,హరీప్రీత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : మర్రి రాజశేఖర్ రెడ్డి

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీని అందజేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: పేద ప్రజలకు కార్పోరేట్ ఆసుపత్రిలో ల్ల మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌కు చెందిన పి.అభిషేక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఆదివారం అభిషేక్ కుటుంబ సభ్యులను అందజేశారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు పెద్దాల నర్సింహ్మా, బిఆర్ఎస్ నాయకులు బత్తుల నారాయణ, ఎస్.రాము, ముప్పిడి మధుకర్‌పాల్గొన్నారు.

బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా దుర్గం శ్రీనివాస్

దుర్గం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

వనస్థలిపురం, సెప్టెంబర్ ప్రభాతవార్త : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట లక్ష్మినరసింహాస్వామి దేవాస్థాన ప్రాంగణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో బిఆర్‌టియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో సిద్దిపేటకు చెందిన దుర్గం శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మాకం బిక్షపతి, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంధం శాంతికుమార్‌గౌడ్‌లు శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మారన్న, కార్యదర్శి రూప్‌సింగ్, వి.నారాయణ, శివశంకర్, శంకర్‌రెడ్డి, మహ్మద్ రఫీయుద్దీన్, నరేష్‌యాదవ్ పాల్గొన్నారు.

శ్రీ బాబా రాందేవ్ శోభాయాత్ర

శోభాయాత్రలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: అల్వాల్‌లో నివసిస్తున్న రాజస్తాన్ వాసులు ఆదివారం శ్రీ బాబా రాందేవ్ శోభా యాత్రను నిర్వహించారు. ప్రతి ఏడాది సెప్టెంబరు 24వ తేదీన శోభా యాత్రను చేపట్టడం జరుగుతుంది. శోభాయాత్రలో అల్వాల్ కార్పొరేటర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎంఇఎస్ కాలనీ వైష్ణమాతా ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర మచ్చబొల్లారంలోని శ్రీ బాబా రాందేవ్ ఆలయం వద్ద ముగిసింది.

తెలుగు వెంకటేశ్ కవిత్వం అత్యాధునికత స్థాయికి చేరుకుంది: శివారెడ్డి

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: విప్లవ రచయితల సంఘం ఆధ్వర్యంలో వియ్యుక్క గ్రంథావిష్కరణ సభ ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. వి.వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా డాక్టర్ విజయభారతి ఆవిష్కరించి ప్రసంగించారు.

భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసిన
రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న గణపతులకు మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్‌ల, సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి కంప్యూటర్ యుగంలో సైతం యువత ఆధ్యాత్మికతకు అధిక ప్రాధాన్యతనిస్తుండడం శుభ పరిణామమన్నారు. ఆధునికతో పాటు ఆధ్యాత్మికతను ఆచరించడం వలన జీవితంలో ఎదురయ్యే అన్ని సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి వస్తుందన్నారు. గణేష్ ఉత్సవాలతో గ్రామాల్లోని ఏ గల్లి చూసినా, ఏ కాలనీ చూసినా ప్రజలంతా భక్తి సంద్రంలో మునిగి తేలుతున్నారన్నారు. మండప నిర్వాహకులు నిత్యాన్న దానాలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు. ఉన్నదాంట్లో ఇతరులకు ఇవ్వడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. తీసుకోవడం కన్నా ఇవ్వడంలోనే అనంతమైన ఆనందం లభిస్తుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రవేఖర్, సాగర్‌గౌడ్, అస్లాం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, నాగరాజు, మలాకి రత్నం, వెంకట్‌రెడ్డి, ఖాజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలపై జరిగిన హింసకు మణిపూర్, ఎల్‌బి నగర్ సంఘటనలే నిదర్శనం

సమావేశంలో ప్రసంగిస్తున్న జస్టిస్ బి.చంద్రకుమార్

హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: స్త్రీలపై పెరిగిన హింసకు మణిపూర్ సంఘటన, ఎల్‌బి నగర్‌లో గిరిజన మహిళపై జరిగిన పోలీసుల హింస ఒక ఉదాహరణ అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. వీటికి ప్రధానంగా కుల వ్యవస్థ, మనుధర్మం కారణాలని, స్త్రీలను తమ అధీనంలో ఉంచుకోవాలనే ధృక్పథంతో ప్రభుత్వాలు ప్రజలకు సంబంధించిన ఆహార దాన్యాల ధరలను విపరీతంగా పెంచి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని ఆయన ఆరోపించారు. చైతన్య మహిళా సంఘం ఆవిర్భావ సదస్సు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ రాధ ఆధ్వర్యంలో జరిగింది. కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా మహిళలు, ఆదివాసీలు, దళితులు ఐక్య ఉద్యమాల ద్వారా రాజ్యాంగ బద్ద సమాజాన్ని నిర్మించుకోవాలని చంద్రకుమార్ సూచించారు. ప్రజాస్వామిక రచయితుల వేదిక కాత్యాయని మాట్లాడుతూ సనాతన ధర్మం నిరంతరం మార్పుకు గురవుతున్నదని, వర్ణాశ్రమ కాలంలోనే తెలిపిందని, ఇది మహిళలను బానిసలుగా చూసిందని ఆరోపించారు. ఈ సభలో చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, నాయకురాళ్ళు సత్య, ఆలివేలు, అనురాధ, అనిత పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నించిన ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: మహేం ద్రహిల్స్‌లోని సర్వే నెం 844వై 1లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్నీ కబ్జా చేసేందుకు యత్నించిన ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ అంజనేయులు తెలిపారు. సికింద్రాబాద్‌కు చెందిన మూర్తి, ఎండి.హారీఫ్, ఎండి.అలీ అనే వ్యక్తులు మహేంద్రహిల్స్‌లోని ప్రభుత్వ ఖాళీ స్థలాన్నీ ఆక్రమించుకోవడానికి యత్ని స్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మ సుందరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూ ఆక్రమణ దారులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

బదిరులకు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి

అంబేద్కర్ యూనివర్సిటీ విసి డా.సీతారామరావు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్ చాన్సలర్ ఇతర ప్రముఖులు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : బదిరులను చేరదీసి వారికి విద్యాబుద్దులు అందిస్తున్న ఆశయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసానీయమని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా. సీతారామరావు కుసుంబ అన్నారు. బేగంపేట్‌లోని హరితప్లాజాలో ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ సైన్ లాంగ్వేజ్ వరల్డ్ డే ఆఫ్ డెఫ్ డే వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వైస్ చాన్స్‌లర్ డా. సీతారామరావు పాల్గొని మాట్లాడుతూ బధిరులకు విద్యను అందించడం చాల కష్టమైన పని అన్నారు. వారికి విద్యతో పాటు ఉపాధి అందిస్తున్న సంస్థ కృషిని అభినందించారు. వినికిడి లోపాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. అనంతరం వారు వేడుకలను సంభందించి బ్రోచర్‌ను ఆవష్కరించారు. బధిర విధ్యార్థులకు సైన్స్ లాంగ్వేజ్ ద్వార ఆన్‌లైన్ క్లాస్‌ను ఎలా ఉచితంగా అందిస్తారో ప్రజెంటేషన్ ద్వార వివరించారు. ఈ కార్యక్రమంలో క్వాల్కలమ్ సీనియర్ డైరెక్టర్ నితిన్ శర్మ, ఓ.యూ ఎడ్యూకేషన్ హెడ్.టి.మృణాళిని, జి.రాజసుభ్రమణ్యన్, విప్రో ప్రాగ్రామ్ మేనేజర్ సుబార్షదాస్, సింక్రాన్ సీనియర్ మేనేజర్ ఊరజ్కమల్, డెల్ ప్రాజెక్టు మేనేజర్ హేచ్ఎస్‌బీసీ వైస్ ప్రసిడెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మోత్కుపల్లి నర్సింహులు దీక్షకు సంఘీభావం

చిక్కడపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎన్టీఆర్ ఘాట్‌లో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు చేపట్టిన నిరసన దీక్షకు ఎన్టీఆర్ వీరాభిమాని,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నైషదం సత్యనారాయణమూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ విరుద్దమని రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగ

దీక్షలో కూర్చున్న చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

డివిజన్ సాధించేవరకు చాంబర్ ఆఫ్ కామర్స్ మద్దతు

చేర్యాల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ముందుంటామని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకోగా ఈ దీక్షలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కూర్చున్నారు. పోరాటానికి చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున రూ.10వేలు అందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి బద్దిపడగ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు అయిత రవీందర్, తాళ్లపల్లి వేణుగోపాల్, బొసెట్టి బుచ్చిరాములు, బిజ్జ రాము, వంగ కొండల్‌రెడ్డి, చిగుళ్లపల్లి కృష్ణమూర్తి, పెద్ది అంజయ్య, బుక్కరాజు, లింగ నర్సింహులు, పాల లక్ష్మినారాయణ, సముద్రాల జగదీశ్వర్, కాలు సాని రాజమల్లారెడ్డి, గంప వెంకటయ్య, కాసుల కుమార్, బెజగం సత్తయ్య, తడక లింగం, ఆకుల లక్ష్మణ్, కలకుంట్ల శ్రీధర్, పర్వాటకం చంద్రారెడ్డి, చంద్రవదన్ మున్నా, ఆవుశర్ల భాస్కర్, సైకం రవీందర్‌రెడ్డి, మంచాల అంజయ్య, పొన్నం నాగరాజు, జైన ప్రభాకర్ కూర్చున్నారు. సంఘీభావం తెలిపిన వారు జేఏసి నాయకులు అందె అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమిగారి మనోహర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కందుకూరి సిద్ధిలింగం, బొమ్మగోని అంజయ్య, ఆవుశర్ల యాదయ్య, పోతుగంటి ప్రసాద్, బోయిని మల్లేశం, నర్ర కేశవులు తదితరులు పాల్గొన్నారు.

మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మాల సంఘం నూతన కార్యవర్గం

హుస్నాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : పట్టణంలోని నల్లరాళ్ల వాడ మాల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా సావుల కనుకయ్య, ఉపాధ్యక్షులుగా దండి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా సావుల శ్రీనివాస్, కోశాధికారిగా సావుల రవిందర్, సహాయ కార్యదర్శులుగా మేకల బాబూరావు, తుమ్మ రాజేష్‌తో పాటు సంఘం గౌరవ అధ్యక్షులుగా సావుల వెంకట్‌రాజ్యం ,సావుల పెద్ద రాజయ్యలను ఎన్నుకోవడంతో పాటు కార్యవర్గ సభ్యులుగా 12 మంది, గౌరవ సలహాదారులుగా 8 మందిని ఎన్నుకున్నట్లు సంఘం నూతన ప్రధాన కార్యదర్శి సావుల శ్రీనివాస్ తెలిపారు.

నూతన ఎస్ఐకి సన్మానం

నూతన ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

రాయపోల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : రాయపోల్ పోలీస్‌స్టేషన్‌కి నూతనంగా విచ్చేసిన ఎస్ఐ రఘుపతిని కాంగ్రెస్ నాయకులు అదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఎస్ఐని కలిసిన వారిలో సత్తుగారి రంగారెడ్డి, ఇప్ప ఆనందం, చింత వెంకట్, ప్రభాకర్‌గౌడ్, చింటూ, నరేష్ తదితరులు ఉన్నారు

డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

కొండపాక, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని మర్పడ్గ మధిర నాగిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పంక్షన్ హాల్ నార్మాణం పూర్తయింది. కని డైనింగ్ హాల్ లేకపోవడంతో ప్రభుత్వం నుండి మరికొన్ని నిధులు డైనింగ్ హాల్ నిర్మాణం కోసం రూ॥ 50 లక్షల మంజూరి కావడంతో అదివారం సర్పంచ్ ఎమల్ల రజిత రాజిరెడ్డి అధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ డైనింగ్ హాల్ నిర్మాణం త్వరగా పూర్త చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎంపిటిసి పత్తి అంజనేయులు, నాయకులు మద్దు భూంరెడ్డి, చెల్లాపూరం కనకయ్య, సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయుడు నరేందర్‌ను సన్మానించిన దృశ్యం

గజ్వేల్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో టిజిటి తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వి.నరేందర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు నరేందర్‌కు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాచం ఫౌండేషన్ చైర్మన్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానం గురువులదేనని, నవసమాజ నిర్మాతలు గురువులేనని అన్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయుడు నరేందర్ విద్యార్థులకు ఆన్‌లైన్ చదువు కోసం ప్రత్యేకమైన కృషి చేశారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు సహాయాన్ని అందిస్తున్నారని, ఇలాంటి గురువులను గౌరవించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, ఎమ్మెల్సీ దయానందగుప్త, ఎఎస్‌పి పోల విజయకుమార్, ఇంపాక్ట్ ఫౌండేషన్ గంప నాగేశ్వర్, వైశ్య వికాస వేదిక గౌరవ సలహాదారుడు దైవాదీనం తదితరులు పాల్గొన్నారు.

వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆదివారం వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద పలువురు కమిటీ సభ్యుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదానంను మించిన దానం లేదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపం వద్ద ప్రతిరోజు భజనలు చేసి ప్రజలలో ఆధ్యాత్మిక చింతన నెలకొల్పే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బరిగె బిక్షపతి, జె.దేశాయ్‌రెడ్డి, అమర రామ్‌నివాస్, మంగోల్ ప్రకాష్, బాలకృష్ణారెడ్డి, బరిగె చంద్రశేఖర్, ఐలయ్య, పబ్బోజు రాము, దాసరి ఐలయ్య, కదుర్ల ఆంజనేయులు, బరిగె శ్రీను, నర్సింలు, లింగం, భూమల్ల రాజు, సత్యనారాయణ, చిలుముల కృష్ణ, అశోక్, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

హుస్నాబాద్ ,సెప్టెంబరు 24,ప్రభాతవార్త

గణనాథుని ఆశీర్వాదం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ వేడుకున్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డు, నెహ్రూరోడ్డు, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో, మార్కండేయ దేవాలయంలో,పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో,వైశ్యభవన్‌లో,నాలుగవ వార్డు, 10వ వార్డులతోపాటు మండలంలోని మీర్జాపూర్, అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన గణపతి మంటపాలను సందర్శించిన ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మీర్జాపూర్ గ్రామంలో ఇటీవల హనుమాన్ దేవాలయ మరమ్మతులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ సొంత ఖర్చులతో చేయించగా గ్రామస్థులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్,వాల సుప్రజనవీన్‌రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు...

మండలంలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన 15 మంది యువతతో పాటు మహిళలు రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఆదివారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర పునర్‌నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపిపి లకావత్ మానససుభాష్,ఆ గ్రామ సర్పంచ్ తరాల లత మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ప్రజాప్రతినిధులు

మర్కుక్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన జాలని రమేష్ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టుకోగా రూ.60వేల చెక్కు మంజూరైంది. ఇట్టి చెక్కును ఆదివారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు స్థానిక సర్పంచ్ అశోక్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బాల్‌నర్సయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములుగౌడ్, మేకల శ్రీనివాస్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు చిన్నికృష్ణ, భాస్కర్, గాలేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రాయపోల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన కిచ్చుగారి నరసవ్వ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న గ్రామానికి నాయకులు కిచ్చుగారి కృష్ణ, బాగన్నగారి నరేష్ గౌడ్, బోమ్మ చంద్రం, డాక్టర్ మహిపాల్,డాక్టర్ గణేష్,డాక్టర్ నగేందర్, డాక్టర్ నాగులు,కిచ్చుగారి రాజు, చెన్నగౌని వెంకట్‌గౌడ్,కిచ్చుగారి దశరథ్, కిచ్చుగారి ఆంజనేయులు దండు మహిపాల్ కలిసి రూ. 10300 ఆర్థిక సహ యం అందజేసారు. బాధితకుటుంబానికి అండగా ఉంటాయని వారు తెలిపారు.

మారేపల్లిలో లంబోదరుడికి పూజలు

కొండాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: మండలంలోని మారేపల్లి గ్రామంలో వినయక చవితి పర్వదినాన కొలువుదీరిన ప్రథమ పూజలందుకునే పార్వతీ దేవి తనయుడు ఏకదంతుడిని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పడమటి అనంత్‌రెడ్డి వినాయక మండపాలకు చేరుకునిపూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహానికి 10వేల రూపాయల చొప్పున తన వంతుగా అనంత్‌రెడ్డి విరాళం అందచేశారు.

ఇబ్రహింపట్నం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా..గెలుపు ఖాయం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఎవరికి కేటాయిం చిన గెలుపు ఖాయమని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహింపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవం తిచందు,సీనియర్ నాయకులు కప్పరి లక్ష్మయ్య అధికార పార్టీ బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యం లో మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతిచందు అధ్యక్షతన నిర్వహి స్తున్న భారీ బైక్ ర్యాలీని ప్రారంభంలోనే పోలీసులు అనుమ తులు లేవని అడ్డుకున్నారు.దీంతో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రం గారెడ్డి పాల్గొని ఇబ్రహీంపట్నంలోని నర్సింహ్మస్వామి అలయం నుండి వందలాది మంది కార్యకర్తలతో పాదయాత్ర నిర్వ హించి అం బేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సంద ర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీం పట్నం కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండ అధిష్టానం వద్ద దరఖాస్తు చేసుకున్న వారిలో అభ్యర్థి ఎవరైన గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరు పనిచేయాలని అన్నారు. ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న అవినీతి అక్రమాలను అరికట్టాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కోట్ల రూపాలయ ప్రజాధనాన్ని దోచుకుం టున్నారని ఆయన ఆరోపించారు.పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకపోయేందుకు సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్(మామ)కు సమన్వయ కమిటీ బాధ్యతలు అప్పగిస్తామని చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి ప్రకటించిన ఆరు సూత్రాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని నాయకులకు,కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికార పార్టీ నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కమ్యునిస్టు సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కృషి చేద్దామని శేఖర్‌గౌడ్ పిలుపును ముందుకు తీసుకెళ్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నరీతిలో కొనసాగు తున్న గ్రూపులను చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతిచందు,సీనియర్ నాయకులు కప్పరి లక్ష్మయ్య చేరిక వారిని ఒక్కటి చేసింది.మల్‌రెడ్డి రంగారెడ్డి, మర్రి నిరంజన్ రెడ్డి,ఈసి శేఖర్ గౌడ్,కొత్తకుర్మ శివకుమార్ ఒకే వేదికపై రావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సహం నింపింది. కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శులు జెడ్పిటిసి బూపతిగళ్ల మహిపాల్,చిలుక మధుసూదన్ రెడ్డి,పాండాల శంకర్‌గౌడ్, బాల్ రాజ్ గౌడ్,రవీందర్ రెడ్డి,వెంకట్‌రెడ్డి,గురునాథ్ రెడ్డి,గౌస్ పాష, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జయమ్మ,కొత్తకుర్మ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రద్దు ప్రభుత్వ వైఫల్యమే

ఆమనగల్లు, సెప్టెంబర్24, ప్రభాతవార్త: ఉన్నత పరీక్షలను నిర్వహించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందుతుందని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు టి. ఆచారి ఆరోపించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ దారుణంగా వైఫల్యం చెందిందని హైకోర్టు పరీక్షల రద్దుకు సంచలన తీర్పు ఇచ్చిందని, అసమర్థత పాలనను సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పరీక్షల రద్దు బాధ్యతను స్వీకరించి నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని ఆచారి డిమాండ్ చేశారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆచారి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సక్రమంగా పరీక్షలను నిర్వహించలేని ధీన స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పరీక్షలను తేలికగా తీసుకుని అడుగడుగున అవంతరాలు సృష్టిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆచారి మండిపడ్డారు. గొప్పలు చెప్పుకోవడం తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి చేసిందేమిలేదని, అన్ని రంగాలలో రాష్ట్ర సర్కారు వైఫల్యాలు మెల్లమెల్లగా బయటపడుతున్నాయని ఆరోపించారు. నిధుల కొరతతోనే గ్రూప్ పరీక్షలు విజయవంతంగా చేపట్టలేకపోయారన్నారు. ప్రజలను వంచించడం, మోసం చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఆచారి ఎద్దేవా చేశారు. గ్రూప్ పరీక్షల రద్దు వెనుక విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డికి విద్యారంగం పట్ల అవగా హన లేకపోవడమే కారణమన్నారు. అందుకు విద్యా విధానంలో అనేక లోపా లు ఉండడంతో ఇబ్బందులు కల్గుతున్నాయన్నారు. పరీక్షల పేపర్ లీక్‌తో వాయిదా పడిన గ్రూప్-1 పరీక్షలు రెండవసారి నిర్వహణలో లోపాలు ఏర్ప డడం వెనుక ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమన్నారు. ఏళ్ళ తరబడిగా సన్నద్ధం అవుతున్న నిరుద్యోగుల పరిస్థితి నేడు అగోమగచార్యంగా తయారైం దన్నారు. మంత్రి కేటీఆర్, కవితలు గొప్పలు మాని రాష్ట్ర వైఫల్యాల గురించి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అనేక రంగాలు విఫలం చెందుతు న్నా, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు సమీక్షలు నిర్వహించరన్నారు. కేవలం ఎక్సజ్, రెవెన్యూ రంగాలపై ఉన్న శ్రద్ధ ఇతర డిపార్టుమెంట్లపై సమీక్షలు ఉండవని ఆచారి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అనేక రంగాలు నేడు ఉద్యమ బాటలో ఉన్నా ప్రభుత్వానికి పట్టింపులేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: పల్లెలు,పట్టణాలు అభివృద్ధికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తులేకలాన్‌లో రూ.92లక్షలతో చేసిన అభివృద్ధిపనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసిరోడ్లు,అండర్ డ్రేనేజి వ్యవస్థ,పల్లె ప్రకృతివనాలు, డంపింగ్ యార్డులు,వైకుంఠదామాల నిర్మాణాంతో పాటు హరితాహారంతో పల్లెలు పచ్చదనంతో విరాజిల్లుతున్నాయన్నారు.గ్రామాల్లో ముఖ్యమంగా లింకు రోడ్ల అభివృద్ధితో వ్యవసాయ భూములకు మంచి డిమాండ్ వచ్చిందని ఆయన అన్నారు. తులేకలాన్-ధర్మన్నగూడ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

రూ.2 లక్షల విరాళం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

దుర్గామాత ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ముని గడప గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి ఆదివారం గౌడ కులస్తుల సంఘం తరపున రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, బిఆర్ఎస్ జిల్లా యువజన కార్యదర్శి ముచ్చపతి బాలయ్య, గ్రామ నాయకులు పంచెదుల ప్రసాద్, నర్ర స్వామి, పబ్బ హరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

చర్చిల అభివృద్ధికి రూ. 5 లక్షల నిధులు

5 లక్షల నిధుల మంజూరు పత్రాలను పంపించిన మాజీ ఎమ్మెల్యే

కొండాపూర్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొండాపూర్‌లో సిఎస్ఐ వెస్లీ చర్చి సిల్వగుట్ట చర్చిల అభ్యున్నతికి 5లక్షల రూపాయలను మంజురు చేయిస్తూ మంజూరు పత్రాలను మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ చర్చి బాధ్యులకు అందేలా చేశారు. ప్రొసిడింగ్ పత్రాలను అందుకున్న సంఘం పెద్దలు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు మదుకర్, పి సామేల్ లూకా సత్యానందం, రాములు, యోహాన్/, స్త్రీల అధ్యక్షులు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

యశ్వంత్‌పూర్ వందేభారత్ రైలు ప్రారంభం

షాద్‌నగర్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త) : రైల్వేలో ప్రయాణం చేసే ఎంతో మంది ప్రయాణికుల సౌకర్యార్థం, గమ్య స్థానాలకు త్వరగా చేర్చే విధంగా నేడు ప్రధాని నరేంద్రమోడీ వివిధ ప్రాంతాలకు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అందులో భాగంగా షాద్‌నగర్ మీదుగా వెళ్లే యశ్వంతపూర్ వందే భారత్ రైల్‌ను సహితం వర్చువల్ పద్ధతి ద్వారా ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆదివారం షాద్‌నగర్ రైల్వే స్టేషన్ ఆవరణలో షాద్‌నగర్ పుర ప్రముఖులు, మున్సిపల్ చైర్మన్, రైల్వే శాఖ అధికారులు తదితరులు కలిసి వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జెండాను ఊపి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... రైల్వే శాఖ చరిత్రలోనే వందే భారత్ లాంటి రైలు మరొకటి లేదని ఈ రైలు సేవల ద్వార ఎంతో మంది ప్రయాణికులు లబ్ధి పొందుతారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ అంతర్జాతీ య స్థాయిలో సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఈ వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతా లను కలుపుతూ అంత్యంత వేగంగా తమ గమ్యస్థానాలకు చేరుకు నేలా వందేభారత్ రైళ్లను తీర్చిదిద్దడం జరిగిందని వారు కొనియా డారు. ఇక్కడి నుంచి ఎంతో మంది ప్రతినిత్యం ఉద్యోగ, వ్యాపార రీత్యా హైదరాబాద్‌కు నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తారని ఈ రైలుతో వారికి సమయం కలిసి వస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో షాద్‌నగర్ పట్టణం మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.

మోత్కుపల్లి దీక్షకు టిడిపి నేతల సంఘీభావం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు చేపట్టిన నిరసనదీక్షకు ఘట్‌కేసర్ మండల టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్‌ఘాట్‌లో చంద్రబాబును జైలుకు పంపడాన్ని నిరసిస్తూ మోత్కుపల్లి నిరసనదీక్ష చేయగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్‌కుమా ర్‌గౌడ్‌తో పాటు ఘట్‌కేసర్ మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, టి.మహేశ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు కొండా జం గారెడ్డిలు వెళ్లి మద్దతు తెలిపారు.

ఆరు గ్యారంటీ పథకాల ఇంటింటి ప్రచారం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, సెప్టెంబర్ 24, (ప్రభాతవార్త) : ఇటీవలే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించేలా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ వినూత్న ప్రయత్నం మొదలు పెట్టారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ అదేశాల మేరకు 25 ఒకే రోజునా నియో జకవర్గ వ్యాప్తంగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. సుమారు 500 వాహనాలతో ఈకార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని, గ్యారంటీలకు సంబందించిన పూర్తి సమాచార పత్రాలతో గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి చేరుకునేలా కరపత్రాలను సిద్దం చేసుకున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించేలా పకడ్బందీగా వ్యహరిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నాడు రాష్ట్రాన్ని ఇచ్చారని, నేడు మరో అవకాశం ఇస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మంచి చేయడానికి ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకు స్థానిక చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆయన

చింత ప్రభాకర్‌కు మద్దతు పలుకుతున్న బావసార్ క్షత్రియ సమాజం

మాజీ ఎమ్మెల్యేకు బావసార్ క్షత్రియ సమాజం మద్దతు

సంగారెడ్డి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: అభివృద్ధిని కాంక్షించే మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింత ప్రభాకర్‌కు వచ్చే శాసనసభ ఎన్నికల్లో మద్దతు ఉంటుందని బావసార్ క్షత్రియ సమాజం అధ్యక్షులు వాదోని చంద్రశేఖర్ ప్రకటించారు. ఆదివారం సదాశివపేటలోని హట్కర్ పేట భవాని మందిరంలో ఏర్పాటుచేసిన బావసార్ క్షత్రియ సమాజం కార్యవర్గ సమావేశానికి చింత ప్రభాకర్‌ను ఆహ్వానించి సమాజం బాధ్యులు శాలువాతో సత్కరించి మద్దతును ప్రకటించారు. సమాజం అభివృద్ధికి రూ. 10 లక్షలు ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేయించిన చింత ప్రభాకర్‌కు సమాజం బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సమాజం మద్దతు చింత ప్రభాకర్‌కు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింత గోపాల్, పార్టీ పట్టణఅధ్యక్షుడు చీల మల్లన్న, కో-ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, సమాజం బాధ్యులు రమేష్ గన్నతి, ఉపాధ్యక్షులు లేండాలే త్రయంబక్ కార్యవర్గ సభ్యులు మహేంద్ర కార్ పాండురంగం, అర్జున్, సత్యసాయణ, దయానంద్ అమర్నాథ్, మహేంద్రకర్, శ్రీనివాస్, ప్రకాష్, సంజీవరావు, నరేందర్ పాల్గొన్నారు.

26న ఐలమ్మ విగ్రహావిష్కరణ

పద్మాదేవేందర్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న రజక సంఘం నేతలు

నార్సింగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 26వ తేదీన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడానికి వస్తానని హామీ ఇచ్చిందన్నారు. 26వ తేదీన సంకాపూర్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మెదక్‌జిల్లా రజక సంఘం నార్సింగి మండల రజక సంఘం సభ్యులందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మల్లేష్, సిద్దిరాములు, కుమార్, మహేష్ పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు

విజేతలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : క్రీడలకు కేంద్రంగా పటాన్‌చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మూడు రోజులుగా పటాన్‌చెరులో జరుగుతున్న సంగారెడ్డి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలకపాత్ర పోషించాలన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెనన విజయ్‌కుమార్, ఎంఈవో రాథోడ్, ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గోసుద్దిన్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు మండలంలో కుల భవనాల ప్రారంభోత్సవం

మాట్లాడుతున్న సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : నేడు(సోమవారం) ఉదయం 10.30 గంటలకు మండలంలోని పలు కుల సంఘంల ప్రారంభోత్సవానికి, అభివృద్ధికార్యక్రమాలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభిస్తారని గుమ్మడిద సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి తెలిపారు. బ్రాహ్మణ సంఘం భవనం, నాయి బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం, రజక సంఘం, మాల సంఘం, మన్నెగూడెం యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవాల అనంతరం శ్రీరామ ఫంక్షన్‌హాల్లో మీటింగ్, భోజనాలు ఏర్పాటు చేయడమైనదినీ తెలిపారు. జడ్పీటిసీ కుమర్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు సకాలంలో విచ్చేయగలరు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా దుర్గం శ్రీనివాస్

వనస్థలిపురం, సెప్టెంబర్ ప్రభాతవార్త : తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట లక్ష్మినరసింహస్వామి దేవాస్థాన ప్రాంగణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో బిఆర్‌టియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో సిద్ది పేటకు చెందిన దుర్గం శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మాకం భిక్షపతి, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంధం శాంతికుమార్‌గౌడ్‌లు శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మారన్న, కార్యదర్శి రూప్‌సింగ్, వి.నారాయణ, శివశంకర్, శంకర్‌రెడ్డి, మహ్మద్ రఫీయుద్దీన్, నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

మోడల్ మున్సిపాలిటీగా బొల్లారం : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : రూ.60 కోట్లతో బొల్లారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆరు కోట్ల నాలుగు లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిపాలన వికేంద్రీకరణ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ పటాన్చెరు నియోజకవర్గంలో మూడు కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారని గుర్తుచేవారు. ప్రతి మున్సిపల్ అభివృద్ధికి నేటి వరకు 60 కోట్లన రూపాయలు నిధులు వెచ్చిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిచామని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

తెలిపారు. ప్రతి కాలనీలో సీసీరోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తూ మిషన్ భగీరథ మంచినీటి నల్ల కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పూర్తి పారదర్శకతతో అవినీతి లేకుండా పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి నిమిత్తం జీవనం కొనసాగిస్తున్నారని, వారందరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. త్వరిత గతిన ఆధునికవసతులతో కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజలు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరిస్తారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా అవి ఆశీర్వాదాలనీ అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ రోజా బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలరన హనుమంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిలే దీక్షలో జేఏసీ నాయకులు

30వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

అల్లాదుర్గం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : అల్లాదుర్గం సబ్ డివిజన్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని, అంతవరకు ఉద్యమం ఆగేది లేదని జేఏసీ నాయకులు కంచరి బ్రహ్మం అన్నారు. నిరాహారదీక్షలు ఆదివారం 30 రోజుకు చేరింది. 30 రోజులుగా దీక్షలు చేస్తున్నా పాలకులకు ప్రజలు బాధలు చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ చేసిన ఇప్పటివరకు తూతూ మంత్రంగా కార్యాలయాలు ఏర్పాటు చేశారని, ఎస్‌టిఓ రాలేదని, వెంటనే ఏర్పాటుచేయాలన్నారు. గురుకులపాఠశాల మంజూరై ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేకు పట్టింపు లేదన్నారు. డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలన్నారు. సబ్‌కోర్టు ఏర్పాటుకు ప్రయత్న చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే 20 కిలోమీటర్ల లోపల పటాన్చెరు, రామాయంపేట రెవెన్యూ డివిజన్ చేశారని, అన్ని అర్హతలు ఉన్న అల్లాదుర్గం సబ్ డివిజన్ వెంటనే రెవెన్యూ డివిజన్ చేయాలని, పరిపాలన సులభతరం అవుతుందని ప్రభుత్వం ప్రజల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు.కార్యక్రమంలో తుకారం, రమేష్, నాగయ్య, గణేష్, లచ్చనాయక్, రంజ్యనాయక్, రాము, కిష్టయ్య, బాలయ్య, బెథాయ్యా, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి మృతి తీరనిలోటు

నార్సింగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి మృతి తీరని లోటు తన సొంత గ్రామమైన పొలంపల్లి కుటుంబ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది మాజీ రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి తూములు కృష్ణారెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకుడని బిజెపికి తీరని లోటు అని వారన్నారు. కార్యక్రమంలో నార్సింగి వార్డుమెంబర్ దాయం నరేష్ పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

గుమ్మడిదల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కానుకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ టెంపుల్ నిర్మాణం కోసం తన వంతు విరాళంగా రూ. 50వేల జడ్పీటీసీ కుమార్‌గౌడ్ ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఆధునిక యుగంలో కూడా వాట్సాప్, ఫేస్‌బుక్, కంప్యూటర్, కే పరిమితం కాకుండా వారంలో ఒక రోజైన దేవ దర్శనం చేసుకోవడం మనసు శాంతిని ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట నాగులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గౌడ్‌ల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

ఈత మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి తదితరులు

హవేలీ ఘనపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :మండలంలో ఆదివారం రాజుపేట గ్రామంలో ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖతో కలిసి హరితహారం కార్యక్రమం భాగంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌడ కులస్థుల ఆర్థిక స్వావలంభనకు ప్రభుత్వం చేయూతనిచ్చి కుల వృత్తులకు గౌరవం పెంచేలా కృషి చేసిన సీఎం కేసీఆర్ ఘనత అన్నారు. కల్లుగీత కార్మికులు మొదలుకొని గౌడన్న ముఖంలో వెలుగు చూడటానికి ప్రభుత్వం ఎల్లవేళలా వెన్నంటే ఉంటుందని స్పష్టం చేశారు. రాజపేట గౌడన్నలు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొదటి దశగా 800 ఈత మొక్కలు నాటారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయలో బాగంగా చెరువు కట్టలో మంచిగా చేసుకుని ఈత వనమి నాటించామన్నారు. ప్రభుత్వం సంక్షేమ ఫలాలలో భాగంగా అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టారని తెలిపారు. మంచి ఆలోచనతో ఈత చెట్లు నాటడం గౌడ్ అన్నల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ లావణ్యారెడ్డి, సర్పంచ్‌లు సరితా సాయగౌడ్, యామిరెడ్డి కిషన్ నాయక్, ఎంపీటీసీ స్వప్న దుర్గారావు, జ్యోతి సిద్దిరామిరెడ్డి, జిల్లా జాగృతి అధ్యక్షులు రమేష్‌గౌడ్, బాబాగౌడ్, నారాగౌడ్, జైపాల్‌గౌడ్, సర్వేయర్ రమేష్‌గౌడ్, సాయాగౌడ్, యాదవ్‌గౌడ్, సిద్దాగౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి ఆర్థిక సహాయం

సంగారెడ్డి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన వినాయక మండపాలను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయులు బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక నిమర్జన కార్యక్రమాలను పురస్కరించుని విజ్ఞేశ్వరుడి మండపాల నిర్వాహకులు చింత సాయినాథ్ తన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు. నిమర్జన కార్యక్రమాలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సంతోష్ గౌడ్, సుధాకర్, ఆహ్మద్, నవీన్, లక్ష్మారెడ్డి, కకుందన రాజు, శ్రీనివాస్, శేఖర్, నరేష్ గౌడ్, రాములు, శ్రీహరి, హనుమంత్‌రెడ్డి, భాను ప్రకాశ్, సలావుద్దీన్, పండు నాయక్, ఆరీఫ్, రాములు, నగేష్ కురుమ, మల్లేశం, మధుకర్‌రెడ్డి, మక్సూద్, బాబు మియా, శంకర్, మల్లేశం, సామెల్, ప్రభాకర్, రాము, రాజు , చోటు మియా తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి ఘనంగా వీడ్కోలు

కొల్చారం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: మండలంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం భజరంగ్‌బలి గణేష్ మండలం ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిత్యపూజలుచేసి ఆఖరి రోజున బ్యాండు మేళాలతో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం కొల్చారంలోని కోతుల చెరువులో వినయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ సమీపంలో కాలనీల మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్‌గౌస్ పాల్గొని మాట్లాడుతూ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, జయంతి, ఈశ్వరి, లీల, కవిత, మాధవి, సుష్మ, శివకుమార్‌గౌడ్, అనిల్ కుమార్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, సభ్యులు అందరూ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడి ఉద్యోగులు

14వ రోజుకు చేరిన అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె

నర్సాపూర్, సెప్టెంబర్ 24.ప్రభాతవార్త: అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించాలని 14 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం దిగిరావడం లేదని, ప్రభుత్వం దిగి రాకపోతే ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు హెచ్చరించారు.ఆదివారం నర్సాపూర్‌లోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 రోజులుగా న్యాయమైన డిమాండ్ కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడిద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వారిపైన అనేక రూపాల్లో భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంఘ నాయకునితో చర్చలు జరిపి సానుకూలంగా స్పందించాలని కోరారు.ఈ కార్య క్రయంలో అంగన్‌వాడి యూనియన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ,అంగన్‌వాడి ఉద్యోగులు సుమిత్ర, మంజుల, నాగరాణి, సహనాజ్, యాదమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని శాంతి నగర్, వాసవినగర్ కాలనీల్లో ప్రతిష్టించిన వినాయకులను ఆదివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విఘ్నేశ్వరుడు అందరిని చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు జగపతి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, నాయకులు రామకృష్ణ, మదుసూదన్‌రావు, శంకర్, కొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వినాయక నిమజ్జన ఉత్సవాలను
శాంతియుతంగా నిర్వహించుకోవాలి : ఎస్ఐ మహమ్మద్ గౌస్

కొల్చారం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: వినాయక నిమజ్జన ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ మహమ్మద్ గౌస్ అన్నారు. ఆదివారం కొల్చారంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వినాయకులను నిమజ్జనం చేసే కోతుల చెరువును మండపాల నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు జూలకంటి సంగమేశ్వర్, చౌరిగారి చిన్నరాములు, చౌరి గారి అంజయ్య, వడ్ల ప్రభాకర్, తిమ్మన్నగారి ఆంజనేయులు, నేరెళ్ల చంటయ్య, కరెంటు రాజాగౌడ్, రామస్వామి, మెతుకు విజయ్, నింగోళ్ల చెన్నయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
-నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కమలాపూర్ గ్రామానికి చెందిన ఏసయ్యకు రూ. 20 వేలు, వీరోజిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌కు రూ.60 వేలు, మల్లయ్యకు రూ. 32 వేలు, మూసాపేట గ్రామానికి చెందిన మంజులకు రూ. 12 వేలు, పెద్దశంకరంపేటకు చెందిన కవితకు రూ.10 మే, గోపని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామమ్మకు 42 వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీపంతులు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, కోఆప్షన్‌సభ్యులు యాదుల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, నాయకులు రవీందర్,గంగారాం, అంజయ్య, పున్నయ్య, వెంకట్‌రెడ్డి, నర్సింలు, ఆడివయ్య, రామాగౌడ్ పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

నర్సాపూర్, సెప్టెంబర్ 24.ప్రభాతవార్త: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిప గణేశ్ మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నర్సాపూర్ బస్టాండ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గోకుల్‌నగర్ యువసేనా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వెంకటేశ్వర హచరీస్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఆశన్నగారి దేవేందర్ యాదవ్, ఎద్దు రమేశ్‌యాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, మాచునూరి రాజుయాదవ్, సురేశ్‌యాదవ్, దేవయ్య, శంకర్, దేవగౌడ్, శ్రీశైలంయాదవ్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విజన్ వృద్ధాశ్రమంలో...

నర్సాపూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త: పట్టణంలోని విజన్ వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాతలు అశ్విని రాజుగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన మెదక్ రాజాగౌడ్ 9వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో విజన్ వృద్ధాశ్రమప్రతినిధి అభర్ణ, అన్నదాతలు రాజు గౌడ్, అశ్విని. కుటుంబసభ్యులు ఆంజనేయులుగౌడ్, హరిబాబు పాల్గొన్నారు.

పద్మశాలి నూతన కమిటీ ఏర్పాటు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి సెప్టెంబరు 24, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటి బాధ్యులతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కమిటి పట్టణ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. పద్మశాలి సంఘం అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్యే హామిచేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి నక్క పప్పి, గౌరవ అధ్యక్షులుగా చింత ఆదర్శ్, స్వీర్ ఎంకన్న, వైస్ చైర్మన్ చింత గోపాల్, పాశగంటి మల్లేశం, మునిపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో పూజలందుకుంటున్న వనదుర్గాదేవి మాత

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

పావన్నపేట, సెప్టెంబరు 24, ప్రభాతవార్త: ఏడుపాలయ వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఒ మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్ నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్‌లు తగు ఏర్పాట్లు చేశారు.

వనదుర్గమ్మకు విదేశీ కరెన్సీ సమర్పణ...

కోరిన కోర్కెలు తీర్చే ఏడుపాలయ వనదుర్గా భవాని మాత తల్లికి రాజన్న సిరిసిల్లా జిల్లా లింగన్నపేట గ్రామానికి చెందిన భక్తులు కోడుమూరి సత్యనారాయణ ఆదివారం అమ్మవారినిదర్శించుకుని యునైటెడ్